# నమస్కారం

శ్రీమతి న్యాయపతి కమలారాంజీ




**ఆరోజు కార్తీక సోమవారం, దేవుడి దర్శనం చేసుకుందామని రామ లింగేశ్వరుడి గుడికి వెళ్ళాను. రోడ్డు మీద అల్లంత దూరం నుంచి పెద్ద క్యూ వుంది.** క్యూ ఎంత త్వరగా కదిలినా, నేను గర్భగుడి దగ్గరకు చేరుకోవడానికి కనీసం మరో అరగంటయినా పడుతుంది. చేసేది లేక వెంట తెచ్చిన కొబ్బరికాయ, అరటిపళ్ళు వగైరాలన్నీ పట్టుకుని నించున్నాను. మా క్యూకి అటూ ఇటూ రోడ్డు మీద ముష్టివాళ్ళు ఆ చివర నుంచి ఈ చివర వరకు కూర్చున్నారు. గుడిలోకి వెళ్తున్నవాళ్ళని అడగడం లేదు. దేవుడి దర్శనం చేసుకుని ఇవతలకు వచ్చేసరికి పట్టుకుంటున్నారు డబ్బుల కోసం.

వాళ్ళల్లో వాళ్ళు హాస్యాలు, దెబ్బలాటలు, వెక్కిరింపులు, వేళాకోళాలు; కొట్టుకోవడాలు రకరకాలు. క్యూలో నించున్నవాళ్ళకి మంచి కాలక్షేపం. నేను దేవుడి దర్శనం కోసం వచ్చే సన్న సంగతి తాత్కాలికంగా మర్చిపోయి వాళ్ళనే గమనిస్తూ నించున్నాను.

"ఈ యేల పెంటయ్యకి బలే కలక్సన్స్‌రా"

"ఆడీరోజు నక్క నడుం తొక్కొచ్చేడురోయ్"

"అసలు రహస్యం సెప్పేదా?"

మిగిలినవాళ్ళు చెవులు రిక్కించుకుని వింటున్నారు.

"అద్గదుగొ ఆడ పక్కన  కూచుందె ఆ గుంట దాన్నించే ఆడికి"

వాళ్ళల్లో వాళ్ళు అటువైపే చూస్తూ పకపక నవ్వులు.

"ఇంతకీ అదెవత్తిరా మనమద్దెన కొత్తగా తయారయింది?"

"అది పెంటయ్య అక్క కూతురట"

"ఇన్నాళ్ళూ లేని అక్క కూతురు ఇప్పుడెక్క డ్నించి వచ్చేసినాది?" చిన్న ఇకిలింపుతో కూడిన నవ్వు నవ్వాడు వాళ్ళల్లో ఒకడు.

అటు వైపు చూశాను. ఆ పిల్ల నిజంగా బాగుంది. కన్ను, ముక్కు తీరుగా వుండి చక్కగా వుంది.

వయసులో వున్న అందాన్ని దాచలేక బహిర్గతం చేస్తున్న చింకి జాకట్టు, అతుకుల చీర, చింపిరి జుట్టుతో, చుట్టూ భయంగా చూస్తూ పెంటయ్య పక్కనే కూర్చుంది ఆ పిల్ల.

ఇంకొంచెం దూరంలో ఇద్దరు ముష్టివాళ్ళు మాట్లాడుకుంటున్నారు.

"ఒరే ఈర్రాజూ! మాటినీకెల్లడానికి మనకి టైముంటుందంటావా?"

"ఉంటుందిరా. అయినా ఆ సినెమా ఈయాల కాపోతే రేపు సూడొచ్చు. ఈ ఆట వచ్చి రెండ్రోజులే కదా అయింది?"

"అమ్మో! చిరంజీవి సినెమా రేపటిదాకా వాయిదా వెయ్యడమా! నువ్వు వస్తే రా లేకపోతే లేదు. నేను మాత్తరం ఈయేల కంపల్సరీగా యెల్లాల్సిందే" అన్నాడు కోటిగాడు.

"అద్సరేగాని కోటీ! ఈయేల నీకేపాటి వచ్చిందిరా?" తన దగ్గిరున్న డబ్బులు లెక్క పెట్టుకుంటూ అడిగాడు వీర్రాజు.

## మీకు తెలుసా?

ప్రపంచంలోని మామిడికాయల్లో 50 శాతం భారత్ నుంచే లభిస్తాయి.

❋ జీడిపప్పు 38 శాతం, కాలీఫ్లవర్ 38 శాతం లభిస్తాయి.

❋ రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో, సర్ పాల్ మెక్ కార్టనే, మూడువేలవ సంగీత కచ్చేరికి అరవై వేలమంది అభిమానులు హాజ రయ్యారు!

❋ ఒక్క రాజధాని నగరం ఢిల్లీలోనే 35 లక్షల మంది మురికి వాడలలోనూ, రోడ్ల మీద నివసిస్తున్నారు. **సేకరణ : గాయత్రి**

"ఎంతో నేదురా, పాతిక రూపాయి లుంటాది. సాయంకాలానికి యింకా డబ్బు కూడుద్ది. కానీ మద్దేన్నం చిరంజీవి సినెమా సూడాల" అన్నాడు కోటి మహా పట్టుదలగా.

వాళ్ళముందున్న ముష్టి చిప్పల్లో, ముందు పరిచివున్న గుడ్డల మీద చిల్లర టపీ టపీమని వచ్చి పడుతున్నాది. వాళ్ళ మొహాల్లో ఎక్కడ లేని సంతోషం, కళ్ళల్లో మెరుపు, మాటల్లో ఉత్సాహం వెల్లివిరుస్తున్నది.

రేపటి గురించి విచారం వాళ్ళకి లేదు.

ఈ రోజు హాయిగా గడిచిపోతే చాలు వాళ్ళకి.

దేవుడి దర్శనం చేసుకుని బయటకు వస్తున్న భక్తులు అయిదో, పదో రూపాయిలిచ్చి వాళ్ళని పంచుకోమంటున్నారు. ఇహ దాంతో వాళ్ళల్లో వాళ్ళకి దెబ్బలాట మొదలవుతున్నది. వాళ్ళల్లో ఒకడు ఆ డబ్బు తన దగ్గర వుంచుకుని మిగతా చిల్లర తర్వాత యిస్తా నంటున్నాడు. దానితో గొడవ మొదలైపోతు న్నాది. భక్తులు విసిరే డబ్బుల కోసం వాళ్ళు వున్న జాగాల్లోంచి లేచిపోయి కొట్టుకుంటూ అక్కడ క్యూలో నించున్న భక్తుల మీద పడిపోతున్నారు. వాళ్ళల్లో కుష్ఠు వ్యాధిగ్రస్తులు కూడా వున్నారు.

ఆ రోజు పరమ పవిత్రమైన దినం. కార్తీక సోమవారం తెల్లవారుజామునే లేచి శుచిగా స్నానం చేసి పట్టుబట్టలు కట్టుకుని మరీ వచ్చారు. అలాంటప్పుడు ఆ ముష్టివాళ్ళందరూ తమ మీద పడిపోతుంటే వాళ్ళకి కోపం రావ డం సహజమే కదా! కొంతమంది వాలంటీర్లు న్నారు. కానీ ఇద్దరు ముగ్గురు ఒక చోట చేరి ఏదో విషయం మాట్లాడుకుంటూ తమ డ్యూటీని తాత్కాలికంగా విస్మరించారు. నాకు ఇక ముష్టివాళ్ళ మీద అటు వాలంటీర్ల మీదా కూడా కోపం వచ్చింది. ఆ వాలంటీర్లున్నది జనాన్ని అదుపులో పెట్టడానికి? లేక కబుర్లు చెప్పుకుందికా అనిపించింది. అసలు ఆ ముష్టి వాళ్ళ గొడవనించి భక్తుల మనసుల్లో వున్న ఆ కొద్దిపాటి ప్రశాంతత మాయమై వుంటుంది.

మనిషి డబ్బు, డబ్బు మనిషి<br>
అకలి, దరిద్రం, స్వార్థం<br>
కామం, క్రోధం, కుళ్ళు కుట్ర<br>
మోసం, దగా, అన్యాయం.

ఈ పదాల చుట్టూ మన ప్రపంచం తిరగ వల్సిందేనా? వీటన్నిటికీ అతీతంగా ఏదీ లేదా?

చదువులు, ఉద్యోగాలు, ప్రమోషన్లు, ప్రేమలు, పెళ్ళిళ్ళు, పిల్లలు.

కోరికలు, కోరికలు, కోరికలు.

తమ భర్తకి ప్రమోషను రావాలని ఒకరు. పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని ఒకరు.


# ప్రియదత్త

సకుటుంబ సచిత్ర వారపత్రిక

**విడి ప్రతి వెల : 8 రూపాయలు**

**చందా వివరాలు**

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 400/-<br>
అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 200/-<br>
మూడు నెలల చందా (పోస్టు ద్వారా) రూ. 100/-

# ఆటవిడుపు

పిల్లల సచిత్ర మాసపత్రిక

**విడి ప్రతి వెల : 8 రూపాయలు**

**చందా వివరాలు**

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 80/-<br>
అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 40/-

**సంవత్సర చందాగా రూ. 450/- చెల్లించిన పాఠకులకి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికతోపాటు పిల్లల సచిత్ర మాసపత్రిక 'ఆటవిడుపు'ని కూడా ఏడాదిపాటు పోస్టు ద్వారా మీ ఇంటికి పంపటం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి చేస్తున్నాము.**

**మీ చందా మొత్తాన్ని మనియార్డర్ లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్' పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్-600 004 చిరునామాకి పంపగోరుతున్నాము.**

**పంపినవారి పేరు, పూర్తి చిరునామా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా మనవి చేస్తున్నాము. చెన్నయ్‌లో ఉన్నవారు చెక్కు ద్వారా చందా మొత్తాన్ని పంపవచ్చు.**

## అ - అర్థ క్రీడ



**ఆటంకవాదులు, ఆద్యంతాలు లేని**
**వ్యాధిగ్రస్తులు**
**ప్రజాస్వామ్యంలో ప్రజారక్తం చిందించి**
**పకపకలాడే**
**పరపీడన క్రీడాసక్తులు, మానసిక**
**రోగులు**
**ఈ మాఫియా ఏ జాతి? ఏ ఊరు? ఏ**
**చోటు?**
**మిఠాయి దుకాణం, నడిరోడ్డు,**
**పరుగెత్తే రైలు,**
**క్రిక్కిరిసిన బజారు, హింసా కేంద్రాలు**
**చావుదెబ్బ కొట్టింది చిరునామాలేని**
**చెయ్యి!**
**పగిలింది వెలలేని ప్రజా హృదయం**
**పేలింది విలువైన జాతి చిహ్నం**
**గుండెలదిరి, చెవులు చిల్లులుపడి,**
**కళ్ళు చెదిరి**
**తలలు పగిలి, అవయవాలు విడివడి**
**భయభ్రాంతులై జనులు ఆదాటుగా**
**అదృశ్యమైయ్యారు**
**అంధకారంలో ఆప్తులందరు**
**వికారులైయ్యారు**
**కమాండోలు, బాంబు స్క్వాడులు,**
**గూఢచారులు**
**కనుగొనలేని తీవ్రవాదుల తీరు**
**తెన్నులు**
**స్వజనులవో? సాటి మానవులవో?**
**తిరిగిరాని పుత్రులకోసం, శోకాలు,**
**జీవులో సజీవులో**
**తెలియని భీతితో నిశ్చేష్టితులై**
**భరోసాలేని బ్రతుకులకై**
**పరిచయంలేని ఈ రహదారి వెంట**
**పడుతూ లేస్తూ పురోగమించాలట**
**ప్రజాస్వామ్యంలోని ప్రజలు**
**ధ్యాన పురుషుల ఓంకార ధ్వనులు**
**దీక్షాపరుల అహింసాపంథాలు**
**పరివేష్టించిన జనజీవనశైలి**
**కల్లోలమైపోయి**
**శాంతి కపోతాలు ఎగిరే స్వేచ్ఛ**
**కోల్పోయి**
**ఆక్రోశిస్తూ అలమటించాయి**
**తీవ్రవాదులు, మతోన్మత్తులు వెరసి**
**జీవన్మృతులు, అందరిని వెలికి**
**తీసి, పెరికివేసే మంత్రమొకటి**
**మేధస్సు, తేజస్సు కలబోసి కూర్చండి!**

**– వి. వాణీమోహన్**

స్వంత ఇల్లు, కారు కావాలని ఒకరు. కొడుక్కి పెళ్ళయితే ఆ వచ్చే కోడలు తమ మాట వినాలని ఒకరు. కూతురికి పెళ్ళి చేస్తే అల్లుడు కూతురి కొంగు పట్టుకుని ఎప్పుడూ తిరుగుతూ, ఆమె మాట జవదాటకూడదని ఒకరు. ఇలా రకరకాలుగా భగవంతుడ్ని కోరుకోవడానికి వస్తారు. కొంతమంది మగాళ్ళయితే తాము చేసేన వెధవ పన్లేవీ పెళ్ళాలకి తెలియకుండా వుండాలని, తమ ప్రేమ వ్యవహారాలేవీ పెళ్ళానికి తెలియడానికి వీల్లేదని, తామేది చెప్పినా, గొర్రె కసాయివాడిని నమ్మినట్టు పెళ్ళాం తమని నమ్మాలని ఎలాంటి అడ్డదారులు తొక్కినా పర్వాలేదు. సమాజంలో తాము మాత్రం పెద్దమనుషులుగా చలామణి అవ్వాలని, తమకి పేరు ప్రతిష్ఠలు, హోదా కావాలని ఆ దేవుడ్ని కోరుకుంటారు. భార్యాభర్తలిద్దరూ కలిసి కోరుకునేవి కొన్ని వుంటాయి. తమ ఒక్కగానొక్క కొడుకు తాము నిశ్చయం చేసిన అమ్మాయినే పెళ్ళి చేసుకోవాలని, ప్రేమ, దోమ అంటూ ఏ అమ్మాయినైనా ఇంటికి తీసుకు వస్తే తాము తట్టుకోలేమని, ఇన్నాళ్ళుగా భక్తితో ఆ దేవుడ్ని పూజిస్తున్నందుకు ఆ మాత్రం కృతజ్ఞతైనా ఆ దేవుడికి లేకపోతే ఎలాగని ఒక వైపు నిలదీసి అడుగుతూనే, మరోవైపు తమ కోరికల లిస్టు చదువుతారు.

పెళ్ళికాని అమ్మాయిలు, పెళ్ళికాని అబ్బాయిలు గుడికి వచ్చి తమ ప్రేమ వివాహం విజయవంతం అవ్వాలని, తమ పెళ్ళికి పెద్దవాళ్ళు ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా అంగీకరించాలని, ఒకవేళ పెద్దవాళ్ళు ఒప్పుకోకపోతే వాళ్ళని ఎదిరించి పెళ్ళి చేసుకుందుకు తగినంత శక్తినైనా ప్రసాదించమని వేడుకోవడానికి వచ్చి వుంటారు. చాలామంది వున్నారు టీనేజి అమ్మాయిలు, అబ్బాయిలు. ఇన్ని రకాలవాళ్ళు ఆ దేవుడి ముందు మనసు విప్పి చెప్పుకుని, తమ తమ మనసులోని కోరికలు తీర్చమని ప్రార్థించడానికి వచ్చి అంత పెద్ద క్యూలో నించుని వుంటే, అలాంటి వాళ్ళందర్నీ తోసేస్తూ ముష్టివాళ్ళు కొట్టుకోవడం ఏమీ బాగోలేదు. వాళ్ళనీ వీళ్ళనీ అందర్నీ చూస్తూంటే నాకు నవ్వు, కోపం రెండూ వస్తున్నాయి. క్యూ కదిలి నా వంతు వచ్చేసరికి ముప్పావుగంట పట్టింది. తీర్థం పుచ్చుకుని, రెండు చేతులూ జోడించి నా మనసులోని మాటని దేముడి ముందు నివేదించుకుందామని అనుకునేసరికి అదేమిటో సడన్‌గా నా మనసంతా బ్లాంకు చెక్‌లాగా అయిపోయింది. అంతా శూన్యం. రెండు వెచ్చటి కన్నీటి బొట్లు నా కళ్ళల్లోంచి యివతలకి వచ్చి చెంపల మీదుగా జారిపోయాయి ఆ దేవుడ్ని చూడగానే. ఎందుకో నాకే తెలీదు. ఎవరైనా చూస్తే బాగుండదని కళ్ళు తుడుచుకుని మనసులోనే అనుకున్నాను.

"నా హృదయానికి ఏ మలినం అంటకుండా, ఈర్ష్య–అసూయ, స్వార్థం–ద్వేషం వీటన్నిటికీ అతీతంగా, నిష్కల్మషంగా వుండేలా చూడు తండ్రీ. జగత్‌రక్షకా!" అని ఆ దేవుడ్ని ప్రార్థించాను.

నేను ఎవరికీ ఒక పది పైసలు కూడా ముష్టి వెయ్యలేదు. వెయ్యదల్చుకోలేదు. నేనేం పాపాలు చెయ్యలేదు. పాపాలు చేసినవాళ్ళకే పుణ్యం కోసం తహతహ వుంటుందేమో! ఒక విధంగా చెప్పాలంటేనాకు ముష్టివాళ్ళంటే చిరాకు. కారణం మరేం లేదు, చాలామంది ముష్టివాళ్ళు సంతోషంగా, హాయిగా వుంటారు. ఆ రోజు గుడి ముందు కూర్చున్న ముష్టివాళ్ళల్లో ఒక్కడు కూడా దీనంగా, నీరసంగా లేడు. వాళ్ళ రాబడి చూస్తూంటే నిజంగా ముష్టి ఒక మదుపులేని మంచి వ్యాపారం అనిపిస్తుంది. కష్టపడకుండా రోజూ ఇరవై ముప్ఫయి రూపాయలు, బియ్యం, పాత బట్టలు ఇవన్నీ సంపాదిస్తూంటే శ్రమ విలువ వాళ్ళకేం తెలుస్తుంది? వాళ్ళంతా సోమరిపోతులు.

ఇలాంటి వాళ్ళ నుంచే మనదేశానికి దరిద్రం పట్టుకుంది. విదేశాల్లో అయితే ముష్టివాళ్ళే వుండరట. ఒక్క మనదేశంలోనే ఇలా పాపం, పుణ్యం అంటూ సెంటిమెంట్లు పట్టుకు వేలాడుతూ అలాంటి వాళ్ళని బాగా మేపుతున్నారు. అసలు ఈ ముష్టివాళ్ళ మీద ఇంత చిరాకు, కోపం రావడానికి ఒక బలమైన కారణం వుంది. చాలాకాలం క్రిందట నేను,

## సమీక్ష

# హనుమ హృదయం

(హనుమంతుడే గానం చేసిన శైలిలో సుందరకాండ గేయం)

**రచన, గానం: జి.వి.ఎస్. మూర్తి**


**రెండు వాల్యూమ్‌లు. మొత్తం రెండు గంటలు.**

**ఆడియో క్యాసెట్ సెట్టు వెల రూ.75/-**

**సి.డి. సెట్టు వెల రూ.150/-**

**ప్రతి సెట్టుతోనూ బాపు గీసిన హనుమ చిత్రం 11"/18" లేమినేటెడ్ పోస్టర్ ఉచితం-స్టాకు ఉన్నంత వరకే)**

**చిరునామా : జి.మనోరమ, డోర్ నెంబర్ 1-4-306/1, మారుతీ వికాస్ కుటీర్, రోడ్డు నెంబర్ 11 (తూర్పు), రామభక్త సమాజం సమీపంలో, న్యూ మారుతీ నగర్, హైదరాబాద్ 500 060.**




ఇటు కవిత్వంలో చూసినా, అటు భక్తి తత్వంలో తొలి అడుగులు మాత్రమే వేస్తున్న పాత్రికేయుడు జి.వి.ఎస్. మూర్తి సుందరకాండను రాయడం, పాడడం చాలా పెద్ద సాహసమని అనిపిస్తుంది. అయితే, ఆయన గానాన్ని సి.డి.లో విన్నప్పుడు ఈ అభిప్రాయాలన్నీ పటాపంచలై పోతాయి.

సుందరకాండను రాయడమే చక్కని వినూత్నత అని అనుకుంటే, భక్త హృదయాలను అలరించే మరిన్ని హృద్యమైన ప్రయోగాలు కూడా దానిలో ఉప్పొంగాయి. ఎంత చక్కగా రాశారో అంత హృద్యంగా పాడారు శ్రీ జి.వి.ఎస్. మూర్తి. సుందరకాండను ఎవరు చెప్పినా సీతమ్మ వారిని చూసిన సన్నివేశాన్ని ఎలా చెప్పారు? ఆమెతో హనుమంతుడు జరిపిన సంభాషణను ఎలా నడిపించారు అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. సీత జాడ కోసం వెదుకుతున్న హనుమంతుడి ఆర్తితో శ్రోతల కళ్ళు చెమర్చే విధంగా మూర్తి చేసిన గానం ఆ తరువాత అమ్మవారిని దర్శించినప్పుడు ఆమెను నైరాశ్యం నుంచి మేలుకొలుపుతూ రాసిన చరణాలు ఎంతో ఉత్తేజం గొలుపుతాయి.

ఎత్తుగడ నుంచే శ్రోతలను ఆకట్టుకునే ఈ క్యాసెట్ ముగింపులో కవి మరొక చక్కని చమత్కారం చేశారు. పౌరాణికులు ఏ ప్రవచనాన్నీ యుద్ధంతో కాక, శాంతితోనో, కళ్యాణంతోనో ముగించాలని రుషి సంప్రదాయం. మరి సుందరకాండ ఎటువంటిదీ అంటే అది యుద్ధ సన్నాహంతో ముగుస్తుంది. అందుకని, సుందరకాండను ఆ ప్రకారమే ముగించి ఆ తదుపరి మంగళంలో భాగంగా శ్రీరామ పట్టాభిషేకం వరకు కథను నడిపించేయడం మూర్తి చేసిన మరొక అందమైన ప్రయోగం. ఇళ్ళలో, గుళ్ళలో, ఉత్సవ పందిళ్ళలో భక్తుల ఎదుట ఇతర గాయకులు కూడా ఈ గేయాన్ని పాడుకోవచ్చునని రచయిత ప్రకటించడం సంతోషదాయకం. భక్తులేకాక, సాహిత్యాభిమానులు, సంగీతాభిమానులు, ప్రత్యేకించి దేవాలయాలు. శ్రీరామ నవమి, సీతారామ కళ్యాణోత్సవాల నిర్వాహకులు అందరూ విని ప్రోత్సహించదగినది. **- నారాయణ జె.**

మా వారు కలిసి సింహాచలం వెళ్ళాం. మెట్లమీద అక్కడక్కడా కర్రచేయి పెట్టుకుని కొంతమంది ముష్టివాళ్ళు అడుక్కుంటూ కనిపించారు. పోనీ పాపం అని జాలేసి డబ్బులిచ్చాం. కొంతసేపటి తర్వాత పరిశీలించి చూస్తే వాళ్ళ మోసం బయటపడిపోయింది. చక్కగా లోపల్నుంచి వాళ్ళ అసలు చేతులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నాకు అప్పుడే వళ్ళు మండింది.

నిజంగా వికలాంగులు, పక్షవాతం వచ్చి కాలు, చేయి పడిపోయినవాళ్ళు, కళ్ళు లేని వాళ్ళు, ముసలైపోయి వంట్లో శక్తి లేని వాళ్ళు, ఆకలితో అలమటించిపోతున్న వాళ్ళు అలాంటి వాళ్ళు ముష్టి ఎత్తారంటే అర్థం వుంది. అంతేకాని దుక్కల్లా వుండి, మంచి వయసులో వుండి, వళ్ళు వంగక అలాంటి వేధవ వేషాలేశారంటే వళ్ళు మండిపోతుంది.

అదుగో ఆ సింహాచలం వెళ్ళి వచ్చిన దగ్గర్నుంచి, అంటే దాదాపు ఇరవై సంవత్సరాల నుంచి ముష్టి కోసం వచ్చే ప్రతీవాడిని శల్య పరీక్ష చెయ్యడం మొదలెట్టాను నేను. వాళ్ళని బాగా పరిశీలించి ముష్టికి అర్హుల్లో కారో నిర్ణయించాకే ముష్టి వేస్తాను, లేకపోతే వెయ్యను, అంతే.

"మధ్యాహ్నం మేట్నీకి వెళదాం పదవోయ్" అన్నారు ఆయన.

"ఏ సినిమాకండి?" అన్నాను నవ్వుతూ.

"చిరంజీవి సినిమా తొందరగా రెడీ అవు" అన్నారు.

హాలు బయట విపరీతమైన రెష్. టికట్ల కోసం పెద్ద క్యూ. ఆ క్యూ పక్కనించి వెళుతూ మామూలుగా ఒకసారి అటు తల తిప్పి చూశాను. ఇద్దరు మగాళ్ళు, వయసులో వున్నారు. టిప్‌టాప్‌గా డ్రస్సయి వున్నారు. ఎవరు వాళ్ళు? ఎవరు? ఎక్కడో చూసినట్టుంది వాళ్ళ మొహాలు! రెండు నిముషాలు ఆలోచించాక అప్పుడు గుర్తొచ్చింది. పొద్దునే గుడి దగ్గర వాళ్ళని చూసిన విషయం. వాళ్ళిద్దరూ వీర్రాజు, కోటిగాడు. వాళ్ళిద్దరూ ముష్టివాళ్ళని చెప్పినా ఎవరూ నమ్మరు. అంత నీట్‌గా తయారయ్యారు వాళ్ళు. నాకు నవ్వొచ్చింది. వస్తున్న నవ్వుని ఆపుకుంటూ హాలు లోపలికి నడిచాను. హాల్లో కూర్చున్నాను. కానీ నా ఆలోచనలన్నీ యింకా ముష్టి వాళ్ళ చుట్టూ తిరుగుతున్నాయి.

ఆ మధ్య ఒకసారి ఒక ముష్టివాడు మా ఇంటి అరుగు మీద నీడ పట్టున ఆయాస పడుతూ వచ్చి కూర్చున్నాడు. ఆ రోజు మంచి ఎండగా వుంది. వాడు కొంతసేపు కూర్చుని ఆయాసం తీరాక వాడి బట్టల మూట విప్పి ఒక్కొక్కటీ పైకి • తీసి చూసుకుంటున్నాడు. కిటికీలోంచి వాడేం చేస్తున్నాడో చూస్తున్న నాకు ఆశ్చర్యం వేసింది.

వాడి వంటిమీద చిన్న కౌపీనం తప్ప ఒక్క బట్టయినా లేదు. అలాంటివాడి దగ్గర మంచి షర్టులు, లుంగీలు. వాళ్ళూ వీళ్ళూ జాలిపడి యిచ్చినవి. కట్టుకునే యోగం కూడా వాళ్ళకి లేదు. ఎందుకంటే అంత మంచి బట్టలు కట్టుకుని ముష్టికి బయలుదేరితే -

"నీకేంరా మంచి షర్టు వేసుకున్నావు! మా కంటే నువ్వే నయం. నీకు ముష్టేమిటి? వెళ్ళు వెళ్ళు" అని అందరూ తోలేస్తారని వాడి భయం. ఎవరి భయాలు వాళ్ళవి. ఎవరి బాధలు వాళ్ళవి. కానీ ఆ బట్టలు అమ్మేసుకుని ఆ డబ్బుతో వాడు ఏమైనా చేసుకోవచ్చు అని



## విజ్‌డమ్ 32వ అంతర్జాతీయ అవార్డుల సభ

విజ్‌డమ్ 32వ అంతర్జాతీయ అవార్డుల ప్రధానోత్సవ సభ డిసెంబరు 14న చెన్నైలోని నారద గాన సభలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేశారు. ముఖ్యంగా వచ్చే మే నెలలో 100 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న శ్రీ రేవూరు పద్మనాభ చెట్టి గారి జీవిత కాల ప్రశస్త సేవకు, జస్టిస్ గోకుల కృష్ణగారు లైఫ్ టైమ్ ఎక్సలెన్స్ అవార్డు, దానకర్ణ బిరుదును శ్రీ పద్మనాభ చెట్టి గారికి ప్రధానం చేశారు. అలాగే ప్రముఖ గాయని పి. సుశీలకు 'సంగీత రత్న' బిరుదు, స్టార్ ఆఫ్ ఇండియా అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా 23వ తెలుగు విజ్‌డమ్ వార్షిక ప్రత్యేక సంచికను జస్టిస్ గోకుల కృష్ణ విడుదల చేశారు. ఫోటోలో విజ్‌డమ్ అధినేత కె.వి. గోవిందరావు, శ్రీ రేవూరు, పి. సుశీల, జస్టిస్ గోకులకృష్ణ, శ్రీ ఎం.బి.ఎన్. రావు (సి.ఎమ్.డి. ఇండియన్ బ్యాంక్) లను చూడవచ్చు.

నాకనిపించింది.

ఒకసారి పేపరులో చదివాను "ఒక ముష్టి వాడి శవం దగ్గరున్న సంచిలో ఇరవే ఏడు వేల రూపాయలు దొరికాయట!"

"పుష్పక్' సినిమాలో కూడా ముష్టివాడి దగ్గర బోలెడు డబ్బుండడం చూపించారు. అలాంటి ముష్టి మహానుభావులు ఎందరో వున్నారు.

దేవుడి పేరు చెప్పి ముష్టికి బయలు దేరుతారు కొంత మంది.

"అమ్మో! దేవుడు! డబ్బులు వెయ్యకపోతే దేవుడిక్కోపం వస్తుంది. శపించేస్తాడు" అని భయం చాలామందికి.

నిజం చెప్పాలంటే నాకు ముష్టివాళ్ళ మీద బోలెడంత జాలి, దయ వున్నాయి. కానీ వాటిని దుర్వినియోగం చెయ్యడం నాకిష్టం లేదు. ముష్టివాళ్ళ మీద నా అభిప్రాయాలు అవి. నా అభిప్రాయాలు అంత తొందరగా మారవు అనినే ననుకుంటున్నాను. అలాంటిది ఒక రోజు –

"అమ్మా! పిడికెడు అన్నం వుంటే వెయ్యండి తల్లీ!" వీధిలోంచి ముష్టివాడు అతి దీనంగా అరుస్తున్నాడు.

లోపల ఏదో పనిలో వున్న నాకు వాడి అరుపులు వినబడుతున్నాయి. కానీ వాడు ఎంత దీనంగా అరిచినా నాకు నమ్మకం చాల్లేదు. గతంలో కాస్సేపు దీనత్వం నటించిన ముష్టివాళ్ళని చాలామందిని చూశాను.

"బాబీ! వీధిలో ముష్టివాడు అరుస్తున్నాడు. వాడు ముసలివాడా కాదా, దుక్కలా వున్నాడో, సన్నగా వున్నాడో, అవయవాలన్నీ సరిగ్గా వున్నాయో లేదో అన్నీ చూసిరా"

బాబీ తెల్లబోయి చూశాడు నా వైపు.

"అదంతా ఎందుకమ్మా నీకు? ఇష్టమైతే పిడికెడు బియ్యం వెయ్యి లేకపోతే లేదని చెప్పెయ్యిగాని, పిడికెడు గింజలు వెయ్యడానికి అంత శల్యపరీక్ష అవసరమా?" అన్నాడు వాడు చిరాగ్గా మొహం పెట్టి.

"అది కాదురా వాడు అన్నం అడుగు తున్నాడు. ఒక్కసారి వాడు ఎలా వున్నాడో చూసి రాకూడదూ?" అన్నాను నేను విసుగ్గా.

వాడిని చూసి రమ్మంటే చూసి వస్తాను. కానీ ఆ నఖశిఖ పర్యంతం వర్ణన నాకు చేత కాదు బాబోయ్, నువ్వే చూడకూడదూ వెళ్ళి"

"వెధవకి అన్నింటికీ చిరాకు, విసుగులే" సణుక్కుంటూ వీధి గుమ్మంలోకి వెళ్ళాను. ముష్టివాడు అతి దీనస్థితిలో కనిపించాడు. వాడి కడుపు లోతుకు పోయి వీపుకి అంటుకుపోయి వుంది. కళ్ళు గుంటలు కట్టి వున్నాయి. నించోవడానిక్కూడా శక్తి లేని వాడిలా నడుం వంగిపోయి వార్ధక్యం చేత శరీరమంతా ముడతలు పడిపోయి వుంది.

"అమ్మా!" గట్టిగా పిలవడానికి నీరసంగా వుంది వాడికి.

"అమ్మా! ధరమతల్లీ! పిడికెడు మెతుకులు వెయ్యండమ్మా! ఆకలికి ప్రాణం తడబడి పోతోంది" ఎలాగో నెమ్మదిగా, అతి కష్టం మీద అన్నాడు. నాకు చెప్పలేనంత జాలేసింది. నేను ఎప్పుడైనా "ముష్టి" అంటూ వెయ్యదల్చుకుంటే ఇలాంటి ముష్టివాడికే. ముష్టి వెయ్యడానికి తగిన అర్హతలన్నీ వాడికున్నాయి.

"అమ్మా" వాడు శోష వచ్చి పడిపోయేట్లు వున్నాడు. కింద కూర్చున్నాడు.

అప్పుడే వేడివేడిగా అన్నం, కూరలు, పప్పు వండి మూతలు పెట్టి వుంచాను. ఎవ్వరం తినకుండా వాడికి ముందు? పోనీ డబ్బులిద్దామంటే వాడు లేచి నాలుగడుగులు కూడా వేసే స్థితిలో లేడు. బియ్యం వేసినా అవి అర్జంటుగా అన్నం అయిపోవుకదా! వాడు అన్నార్తుడు. వాడి ఆకలి తీరడానికి అన్నం కావాలి. బాగా ఆలోచించాను. లోపలికి వెళ్ళి ఒక ప్లేటు నిండా వేడి వేడి అన్నం, పులుసు, కూర పట్టుకొచ్చాను. వాటిని చూడగానే వాడి మొహంలోకి వింతకాంతి ప్రవేశించింది. విస్తరాకుని గుమ్మం కింద ఒక పక్కగా వేసి నేను తెచ్చినవి ఆకులో వేసి తిను అన్నాను. వాడు వెంటనే తినడం ప్రారంభించాడు. వాడు ఆబగా అన్నం తినే తీరు చూస్తూంటే నాకా క్షణంలో భాషకందని ఏదో వింత అనుభూతి, ఎనలేని తృప్తి లభించాయి. మనసులో ఏ మూలో చిన్న స్పందన కలిగింది. ఒక అన్నార్తుడికి అన్నం పెట్టి ఆకలి తీర్చడంలో ఇంత తృప్తి వుంటుందని నేను ఎప్పుడూ వూహించలేదు.

మన కళ్ళ ముందే మనం యిచ్చింది వాడు సద్వినియోగం చేస్తున్నాడనే గొప్ప భావమే మనకి ఇంత తృప్తిని కలిగిస్తుందేమో మరి! వాడు అన్నం అంతా ఒక్క మెతుకు కూడా కింద పడకుండా అంతా తినేసి వేళ్ళతో ఆకు మీద రాసి నాకి నాకి మరీ తినడం చూస్తే నా మనసు కెలికినట్టుగా అయింది. వాడు తిన్న విస్తరాకు కడిగిన విస్తరాకులా వుంది. వాడు ఆకుని దూరంగా పారేసి వస్తూంటే ఫ్రిజ్‌లోని చల్లటి నీళ్ళు చెంబుడు తెచ్చిపెట్టాను. వాడు అవి తాగుతూంటే నేను వాడి మొహం వైపు చూస్తూ నించున్నాను. వేడి వేడి అన్నం తిన్న తర్వాత అంత చల్లటి నీళ్ళు మెల్లగా వాడి గొంతులోంచి దిగుతూంటే వాడికెంత హాయిగా వుంటుందో నేను ఊహించగలను? నిజం చెప్పాలంటే నాకు అప్పటిదాకా ఏ పని చేసినా కలుగని అనిర్వచనీయమైన తృప్తి ఆ క్షణంలో కలిగింది. వాడు మెల్లగా లేచి తన చిరుగుల సంచిని భుజానికి తగిలించుకుని, నీళ్ళు నిండిన కళ్ళతో నావైపు చూస్తూ రెండు చేతులు ఎత్తి నాకు నమస్కారం చేశాడు. అది చాలు నాకు కృతజ్ఞత తెలుపుకోవడానికి.

ఆ నమస్కారం నా జీవితంలో నేనెప్పుడూ మర్చిపోలేను. ❋